# ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేయాలి

- రాష్ట్ర ఎన్నికల అదనపు ప్రధాన అధికారి లోకేశ్‌కుమార్

గూగుల్ మీట్‌లో కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జనవరి 31 : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈనెల 5వ తేదీ నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తనిఖీ చేయాలని రాష్ట్ర ఎన్నికల అదనపు ప్రధాన అధికారి లోకేశ్‌కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ రవి నాయక్‌తో మాట్లాడారు. ఈవీఎంలు, వినియోగం తదితర అంశాలపై సూచనలు, సలహాలు చేశారు. మొదటి విడతలో ఎఫ్ ఎల్‌సీని నిర్వహించాల్సిందిగా తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి


పెద్ద రేవల్లిలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, జనవరి 31 : మండలంలో సమస్యలను పరిష్కరించడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దరేవల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**గ్రామాలాభివృద్ధికి సహకరించాలి**

నవాబ్‌పేట, జనవరి 31: గ్రామాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊరంచుతండాలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీల కతీతంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో భద్రూనాయక్, సర్పంచ్ సోనీబాయి, ఉపసర్పంచ్ రాములునాయక్, ఎంపీటీసీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**భవనాల ప్రారంభం..**

జడ్చర్ల, జనవరి 31 : జడ్చర్ల మండలంలోని ఆలూరులో నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని మల్లెబోయిన్‌పల్లిలో రూ.40లక్షలతో మన ఊరు-మనబడి కింది ప్రాథమిక పాఠశాల అదనపు గదులతోపాటు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించారు. బూర్గుపల్లిలో రూ.40లక్షలతో మనఊరు-మనబడి కింది నిర్మించిన పాఠశాలల అదనపు తరగతి గది ప్రారంభించారు. కార్యక్రమాలలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచులు కృష్ణకుమార్, పద్మమ్మ, సుకన్య, ఎంఈవో మంజులాదేవి, ఎంపీడీవో వెంకటప్రసాద్, ఎంపీవో జగదీశ్, ఏఈ జవహర్‌బాబు తదితరులు ఉన్నారు.

# పంచాయతీ భవనం ప్రారంభం

పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కృష్ణ, జనవరి 31 : మండలంలోని మురహరిదొడ్డి, కాన్‌దొడ్డి గ్రామాల్లో బుధవారం గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమాపాటిల్, సర్పంచులు దేవేంద్రప్ప, జయమ్మ, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ రాంచంద్ర, సింగిల్‌విండో డైరెక్టర్ సోమశేఖర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను వసూళ్లపై దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 31 : ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం రెవెన్యూ సిబ్బందితో ఆస్తి పన్ను వసూలుపై తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయిలు ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి చివరి నాటికి వందశాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు.

# హైదరాబాద్ తరలిన స్టాఫ్‌నర్సులు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 31: కేసీఆర్ ప్రభుత్వంలో చేపట్టిన స్టాఫ్ నర్సు పరీక్షలో జిల్లా నుంచి 308 మంది ఎంపికయ్యారు. వీరికి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా నుంచి స్టాఫ్‌నర్సులు 7 ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కృష్ణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**స్టాఫ్‌నర్స్‌కు సన్మానం**

ఊట్కూర్, జనవరి 31 : మండలంలోని బిజ్వారానికి చెందిన హన్మంతు, బాలమ్మ దంపతుల కుమార్తె శ్రావణి ఇటీవల ప్రభుత్వం వెల్లడించిన స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపికైంది. దీంతో బుధవారం బీఆర్ఎస్ నాయకులు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్‌గౌడ్, జగదీశ్, హన్మిరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

- ఎస్పీ యోగేష్‌గౌతమ్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ యోగేష్‌గౌతమ్

నారాయణపేట, జనవరి 31 : రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఫిబ్రవరి 14వ తేదీ వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రతా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాలపై జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు, మోటార్ వెహికిల్ అధికారి మేఘాగాంధీ, వీరస్వామి, ఆర్ఐ శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు**

పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జిల్లాలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ వివరాలు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 64 మంది బాల కార్మికులను గుర్తించినట్లు తెలిపారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న 11మంది యజమానులపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ధన్వాడ, జనవరి 31 : పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మంత్రోనిపల్లిలో జీపీ భవనం, ఎమ్మోనిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ మహిళక్షేమ పథకంలో మహిళలకు ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని హామీలు అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు భారతి, శాంతమ్మ, ఎంపీటీసీ సుధీర్‌కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, నాయకులు వెంకట్‌స్వామి, నర్సిములు, సచిన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, నరహరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విద్యార్థినికి మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, జనవరి 31 : జిల్లా కేంద్రంలోని మాడల్ బేసిక్, గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం అందజేశారు.

**శిల్పారామం పరిశీలన**

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 31 : జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలి సమీపంలో గల శిల్పారామాన్ని బుధవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పారామాన్ని వివిధ కార్యక్రమాలకు వినియోగించాలని అధికారులకు సూచించారు. టూరిజం, మున్సిపల్ శాఖ వారు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ఈఈ మధుసూదన్‌రెడ్డి, మేనేజర్ అమర్నాథ్‌రెడ్డి, నాయకులు సిరాజ్‌ఖాద్రీ, కౌన్సిలర్ రషీద్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు ఏర్పాట్లు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 31 : ఈనెల ఒకటో తేదీ నుంచి 15వరకు నిర్వహించనున్న ఇంటర్ ప్రాక్టికల్స్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్‌సుమన్ తెలిపారు. బుధవారం వివిధ కళాశాలలను తనిఖీ చేసి ల్యాబ్, పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

బాలానగర్, జనవరి 31 : మండల కేంద్రంలోని అంగన్ సెంటర్-1ను బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ కమల తదితరులు ఉన్నారు.

## డయల్ యువర్ డీఎంకు ఫిర్యాదులు

నారాయణపేట రూరల్, జనవరి 31 : నారాయణపేట ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి పలువురు డీఎం లక్ష్మీ సుధకు ఫిర్యాదు చేశారు. నర్వ, రాయికోడ్ బస్సు సమయాన్ని రావడం లేద ని, ఉట్కూర్ వయా పులిమామిడికి బస్సు ను పునరుద్ధరించాలని కోరారు. అలాగే వత్తుగుండ్ల రూట్‌లో బస్సులు పెంచాలని, నర్వ నుంచి మఖ్తల్‌కు బస్సు సౌకర్యం, గత్ప బస్సు పునరుద్ధరణ పలు సమస్యల ను డీఎంకు వివరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## చీడపీడల నివారణపై అవగాహన

జడ్చర్ల, జనవరి 31 : మండలంలోని నసరుల్లాబాద్ తండాలో చీడపీడలు, సమగ్ర సస్యరక్షణ గురించి ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణబాబు బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతుల పొలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి గోపీనాథ్, ఏఈవో సాయికుమార్ ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కౌన్సిల్ సమావేశంలో అకౌంట్‌ను నిలదీస్తున్న కౌన్సిలర్లు

భూత్పూర్, జనవరి 31: మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన నాట్ స్టార్టెడ్ పనులను ఆపాలని షరతు విధించడం సరికాదని, ప్రజల సమస్యలను గుర్తించే ఆ పనులను మంజూరు చేసి ఉంటారని ప్రభుత్వం గ్రహించి పనులు చేసేందుకు అనుమతులివ్వాలని సభ్యులు తీర్మానం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో దాదాపు రూ.1కోటీ పనులు(డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం) ఆపడం సరికాదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా అమిస్తాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్, శ్మశాన వాటిక నిర్మాణాలకు తీర్మానం చేశారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కార్మికుల పిల్లలను వారసత్వంగా విధుల్లోకి తీసుకోవడంపై చర్చించారు. చేసిన పనులకు ఆరు నెలలు దాటినా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించక పోవడంపై అకౌంటెంట్‌పై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ వార్డుల్లో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కొత్త స్తంభాలు , వైర్లు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు విద్యుత్ ఏఈ మాట్లాడుతూ ఎన్ని స్తంభాలు అవసరమో కౌన్సిలర్లు వివరాలిస్తే మంజూరు చేయిస్తానని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ కెంద్యాల శ్రీనివాసులు, కమిషనర్ నూరుల్ నజీబ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, నాగమ్మ, రామకృష్ణ, వసంత, సూర్యకళ, కృష్ణవేణి, తైసీన్‌ఫాతిమా, మేనేజర్ అశోక్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్యుల నియామకంపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్, జనవరి 31 : కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలలో వైద్యుల నియామకంపై అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా దవాఖానలో విధులు నిర్వర్తిస్తూ మెడికల్ కళాశాలలో పనిచేసేందుకు వీలవుతుందా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విగ్రహావిష్కరణ

గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, జనవరి 31 : జాతిపిత మహాత్మాగాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ మాలతి అన్నారు. బుధవారం మండలంలోని మోతిఘణపూర్‌లో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశ్‌ముఖ్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాదిరెడ్డి, వెంకటేశ్, షమీమ్ తదితరులు ఉన్నారు.

# సర్పంచులకు సన్మానం

బాలానగర్, జనవరి 31 : మండలంలోని 37 గ్రామ పంచాయతీల సర్పంచులను బుధవారం పెద్దాయపల్లి గ్రామ శివారులోని రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఐదేండ్లపాటు గ్రామాల్లో నిర్వహించిన వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచులు తిరుపతినాయక్, శంకర్, గోపినాయక్, రమేశ్‌నాయక్, మాలతి, రమేశ్, మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ వర్కింగ్ మండల అధ్యక్షుడు బాలునాయక్, బీసీసెల్ మండలాధ్యక్షుడు బాలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్ తదితరులు ఉన్నారు.

**రాజాపూర్ మండలంలో..**

రాజాపూర్, జనవరి 31 : పల్లెల అభివృద్ధిలో సర్పంచులు చేసిన సేవలు మరవలేనివని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ సుశీల అధ్వ టర్యంలో మండలంలోని సర్పంచులను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీవో వెంకట్రాములు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, ముడా డైరక్టర్ శ్రీశైలంయాదవ్, సర్పంచులు గంగాధర్‌గౌడ్, గోవిందునాయకర్, కృష్ణయ్య, సేవ్యానాయక్, సుధారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


రాజాపూర్‌లో సర్పంచులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**నవాబ్‌పేట మండలంలో..**

నవాబ్‌పేట, జనవరి 31 : మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు బుధవారం సన్మానించారు. నవాబ్‌పేట సర్పంచ్ గోపాల్‌గౌడ్, ఊరంచుతండా సర్పంచ్ సోనీబాయి, ఉపసర్పంచులు రాములునాయక్, గౌసియా అబ్దుల్లా, వార్డు సభ్యులను సన్మానించారు.

# ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జీవించాలి

నారాయణపేట, జనవరి 31 : ప్రతిఒక్కరూ కలిసి మెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని పోలీస్, రెవెన్యూ అధికారులు తెలిపారు. బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ అధికారులు సివిల్ రైట్స్ డేను నిర్వహించారు.సమాజంలో మూఢనమ్మకాలు, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా జీవించాలన్నారు.

**ఊట్కూర్‌లో..**

ఊట్కూర్, జనవరి 31 : చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆర్ఐ వెంకటేశ్, కానిస్టేబుల్ చంద్రాయు డు అన్నారు. బుధవారం మండలంలోని పెద్దజట్రంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కతలప్ప, ఎంపీటీసీ కిరణ్, మాజీ సర్పంచ్ సాయిలుగౌడ్ పాల్గొన్నారు.

**అడ్డాకులలో..**

మూసాపేట(అడ్డాకుల), జనవరి 31 : అడ్డాకుల గ్రామ పంచాయతీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డాకుల డీటీ స్వప్న, సర్పంచ్ మంజుల, గిర్ధావర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి :డీఐఈవో

మిడ్జిల్, జనవరి 31 : విద్యార్థులు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని డీఐఈవో శ్రీధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐఈవో మాట్లాడారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, భయాందోళనకు గురికావొద్దని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కళాశాలకు డ్యూయల్ డెస్క్, బెంచీలు, గ్రీన్‌బోర్డులు అందజేసిన జేపీఎన్‌సీఈ ప్రిన్సిపాల్ సుజీవన్‌కుమార్, ప్రియదర్శిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

భూత్పూర్, జనవరి 31: మండలంలోని మద్ది టగట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెన్నయ్య తల్లి నాగలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్రూం ఇండన్లు పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు నాణ్యతగా, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కొండప్పకు సన్మానం

దామరగిద్ద, జనవరి 31 : దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పను జిల్లా పరిషత్ మాజీ సభ్యురాలు వెంకటమ్మ, రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బీమయ్యగౌడ్ బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ నిర్మాణంలో వివాదం

జడ్చర్ల టౌన్, జనవరి 31 : మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్‌కాలనీలో ఆలయం ప్రహరీ నిర్మాణం విషయంలో బుధవారం వివాదం తలెత్తింది. శ్మశాన వాటికకు దారిలేకుండా ప్రహరీ నిర్మాణం చేస్తున్నారంటూ ఓ వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్, కౌన్సిలర్ లత ఇరు వర్గాలతో మాట్లాడి సమస్య జఠిలంకాకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

కృష్ణ, జనవరి 31 : మండలంలోని ఆలంపల్లిలో బుధవారం బస్సప్పగౌడ్ ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో దగ్ధమైంది. చుట్టుపక్కల వారు బిందెలతో నీళ్లు పోసి ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను ఆర్పారు.

# సీఐలు, ఎస్సైల బాధ్యతల స్వీకరణ

జడ్చర్ల టౌన్, జనవరి 31 : జడ్చర్ల పట్టణ సీఐగా ఆదిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న రమేశ్‌బాబు హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి బదిలీకాగా, ఆయన స్థానంలో నల్గొండ డీటీసీలో పనిచేస్తున్న ఆదిరెడ్డి బదిలీపై వచ్చారు.

**మక్తల్ సీఐ..**

మక్తల్ టౌన్, జనవరి 31 : మక్తల్ సీఐగా చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్లో సీఐగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ బదిలీపై మక్తల్‌కు వచ్చారు.

**పేట ఎస్సైగా వెంకటేశ్వర్లు**

నారాయణపేట, జనవరి 31 : నారాయణపేట ఎస్సైగా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సైగా విధులు నిర్వర్తించిన ఈయన నారాయణపేటకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వర్తించిన విజయ్‌కుమార్ మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు.

**మరికల్ ఎస్సైగా..**

మరికల్, జనవరి 31 : మరికల్ ఎస్సైగా మురళి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మదనాపూర్ నుంచి మరికల్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై నారాయణపేట వీఆర్‌కు బదిలీపై వెళ్లారు.

**ధన్వాడ ఎస్సైగా ..**

ధన్వాడ, జనవరి 31 : ధన్వాడ ఎస్సైగా రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహబుబ్‌నగర్ నుంచి ధన్వాడకు బదిలీపైరాగా, ఇక్కడ పనిచేసిన రమేశ్ మహబుబ్‌గనర్ వీఆర్‌కు వెళ్లారు.

# హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరించాలి

ఊట్కూర్, జనవరి 31 : మండల ప్రజల సౌకర్యార్థం ఊట్కూర్ నుంచి పులిమామిడి మీదుగా హైదరాబాద్‌కు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సును పునరుద్ధరించాలని టీవీవీ జిల్లా సమన్వయకర్త బిజ్వారం మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను కొద్దినెలల కిందట డిపో అధికారులు రద్దు చేయడంతో పరిసర గ్రామాల వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సమస్యను డయల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా డిపో అధికారులకు వివరించినా అధికారులు స్పందించటం లేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రం నుంచి నేరుగా హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.